## అభివృద్ధిని చూసే చేరికలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

బషీరాబాద్, అక్టోబర్ 5 : అభివృద్ధిని చూసే బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం ఎక్మాయి గ్రామానికి చెందిన 50 మందికిపైగా ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, కరన్‌కోట్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అం తకు ముందు దామర్‌చేడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఏసీ ఎస్ చైర్మన్ అల్లాపూరం వెంకట్‌రాంరెడ్డి, జడ్పీటీసీ శ్రీని వాస్‌రెడ్డి, ఎంపీటీసీ మధు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణాగోపాల్‌రెడ్డి, నాయకులు రాములు, రవి, సుదర్శన్, శ్రీమంతు, నర్సింహులు, అర్జున్ పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం



చేవెళ్లరూరల్: ఎంపికైన వారిని సన్మానిస్తున్న సర్పంచ్ రాజశేఖర్

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 5 : మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన నలుగురు యువకులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గురువారం సర్పంచ్ ముత్తంగా రాజశేఖర్ ఆధ్వర్యంలో యువకులను సన్మానించారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారిలో ముత్తంగి కుమార్, భానుచందర్, చుక్కల శ్రీకాంత్ గౌడ్, మహ్మద్ సాజిత్ ఉన్నారు.

**మాడ్గుల :** మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన పగుడాల నరేశ్ విద్యుత్ శాఖలో జేఎల్ఎం ఉద్యోగం సాధించాడు. అదేవిధంగా పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన ముకరోజు నవీన్, సూదిని మధుకర్‌రెడ్డి, రాషద్‌బాబాలను గ్రామ యువకులు సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు శంకర్, కడారి అల్లాజీ, అశోక్, దేవేందర్, కిరణ్, హరిశ్‌రెడ్డి, రమేశ్, బాబా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ :** ఇటీవల వెల్లువడిన కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని నాందార్‌ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన బింగి ప్రవీణ్‌కుమార్ ఉద్యోగం సాధించాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు యువకుడిని అభినందించారు.

## గ్రామాభివృద్ధి కి నిరంతర కృషి



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ సత్యనారాయణ

శంకర్‌పల్లి, అక్టోబర్ 5 : గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని శేరిగూడ గ్రామ సర్పంచ్ మైలారం సత్యనారాయణ అన్నారు. గురువారం గ్రామంలో రూ.20 లక్షల హెచ్ఎండీఏ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాటల పార్టీ ..మాది చేతల ప్రభుత్వం

### కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట, అక్టోబర్ 5 : కాంగ్రెస్ మాటల పార్టీ అయితే బీఆర్ఎస్ చేతల ప్రభుత్వమని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించారు. బురాన్‌పూర్‌లో రూ.5 కోట్లతో నిర్మించే బీసీ బాలికల గురుకుల పాఠశాల భవనానికి, బొంరాస్‌పేటలో రూ.3.20 కోట్లతో చేపట్టే రోడ్డు విస్తరణ పనులకు, భోజన్నగడ్డతండా-మైసమ్మగడ్డతండా, హంసాన్‌పల్లి-సత్తుర్‌కుంటతండా, చెరువుముందలితండా బీటీ రోడ్లకు, కూబ్యానాయక్‌తండా, టేకులగడ్డతండాలో జీపీ భవనాలకు, మూడు మామిళ్లతండా రోడ్డులో వంతెన నిర్మాణానికి, నాగిరెడ్డిపల్లిలో లింగాయత్‌ల కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన, చౌదర్‌పల్లిలో పల్లె దవాఖానా, గ్రామ పంచాయతీ భవనం, ముదిరాజ్ కమ్యూనిటీ భవనం, మన ఊరు-మనబడి పాఠశాలను, నాగిరెడ్డిపల్లిలో గ్రామ పంచాయతీ భవనంను,కాకర్లగండితండాలో భంజారా భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. బాపల్లితండాలో రైతులకు పట్టాపాసు పుస్తకాలను, ఆయా గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను, క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ నాయకులకు గ్రామాలు ప్రజలు గుర్తుకు వస్తారని అన్నారు. తొమ్మిది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు చేసిందేమీ లేదని, హైదరాబాద్‌లో కూర్చుని ఆర్టీఏ కింద దరఖాస్తులు ఇచ్చి భూముల వివరాలు తెలుసుకుని బెదిరించడం ఒక్కటే చేశాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే దొంగ హామీలను ప్రజలు నమ్మరాదని సూచించారు. అన్ని వర్గాలు, మతాలను సమానంగా ఆదరించడమే సీఎం కేసీఆర్ ఉద్దేశ్యమని అందులో భాగంగానే ప్రభుత్వం ఏటా రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ పండు గలకు ఉచితంగా చీరలు, బట్టలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమీబాయి, వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీలు నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, బొంరాస్‌పేట, దుద్యాల మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు కోట్ల యాదగిరి, చాంద్‌పాషా, మండల యూత్ అధ్యక్షుడు మహేందర్, కోఆప్షన్ సభ్యుడు ఖాజా మై నుద్దీన్, బీఆర్ఎస్ తాలూకా యూత్ అధ్యక్షుడు నరేశ్‌గౌడ్, పార్టీ నాయకులు దేశ్యానాయక్, మహ్మద్ బాబర్, వాహబ్, రవిగౌడ్, సోంనాథ్, హీర్యానాయక్, ఎంపీడీవో వెంకన్‌గౌడ్, ఎంపీవో పాండు, ఎంఈవో రాంరెడ్డి, వైద్యాధి కారి హేమంత్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- బతుకమ్మ చీరలు, క్రీడాకారులకు ఆట వస్తువుల పంపిణీ



యాచారం : మహిళకు బతుకమ్మ చీరను అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం, అక్టోబర్ 5: తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గున్‌గల్ గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలు, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్‌లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితోనే విదేశాలలో మహిళలు బతుకమ్మ పండుగను నేడు ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం దసరా కానుకగా తెలంగాణ ఆడపడుచులకు రాష్ట్రంలో 1.5కోట్ల చీరలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. మండలంలో 18 సంవత్సరాలు నిండిన 13 వేల మంది ఆడపడులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. గ్రామీణ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు. అనంతరం మండలంలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన జిట్టె రాములుకు రూ.36 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య, జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ, మార్కెట్ కమిటి చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, డైరెక్టర్ తలారి మల్లేశ్, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భాష, సర్పంచ్‌లు ఇందిర, జంగయ్య, కృష్ణ, హబీబుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు చిన్నోళ్ల యాదయ్య, యాదయ్యగౌడ్, ఖాజు, గోపాల్, భీం యాదవ్, రమేశ్, అచ్చన దానయ్య, భాష పాల్గొన్నారు.

**మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి**

షాబాద్ : తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ కానుకగా ఆడబిడ్డలకు అందిస్తున్న బతుకమ్మ చీరలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ జడల లక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తమ్మలి సుబ్రహ్మణ్యేశ్వరితో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అదే విధంగా సీతారాంపూర్, మల్లారెడ్డిగూడ, హైతాబాద్, పెద్దవేడు, తాళ్లపల్లి, రేగడిదోస్వాడ తదితర గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. యువతకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. కార్యక్రమంలో ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, సర్పంచ్‌లు కొత్త పాండురంగారెడ్డి, చందిప్ప జంగయ్య, మల్లేశ్, శ్రీనివాస్‌గౌడ్, రాములు, పెంటయ్య, ఎంపీటీసీ గుత్తి సునీత, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఈర్లపల్లి గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ**

చేవెళ్ల రూరల్ : ఈర్లపల్లి గ్రామంలో ప్రభుత్వం అందజేసిన బతుమక్మ చీరలను ఎంపీడీవో హిమబిందు సర్పంచ్ రాజశేఖర్‌తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**ఆమనగల్లు :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామంలో కౌన్సిలర్ కమఠం రాధమ్మ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కమఠం వెంకటయ్య, కాలే విక్రమ్, మున్సిపల్ కమిషనర్ శ్యామ్‌సుందర్, గ్రామస్తులు చంద్రకళ, ఎల్లయ్య, బాలకృష్ణయ్య, జైపాల్, పెద్దయ్య, మమత, భాగ్యమ్మ, అనంతమ్మ, జంగమ్మ పాల్గొన్నారు.

**క్రీడా సామాగ్రి అందజేత**

కడ్తాల్ : మండలంలోని క్రీడాకారులకు ప్రభుత్వం అందజేస్తున్న క్రీడా సామగ్రిని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ గురువారం క్రీడాకారులకు అందజేశారు. క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఏంపీవో మధుసూదనాచారి, సర్పంచ్‌లు హరిచంద్‌నాయక్, పాండూనాయక్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



షాబాద్ మండలం సీతారాంపూర్‌లో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కొత్త పాండురంగారెడ్డి, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య



చేవెళ్లరూరల్ : ఈర్లపల్లి గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలు అందజేస్తున్న ఎంపీడీవో హిమబిందు, సర్పంచ్ రాజశేఖర్